# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, సెప్టెంబర్ 7 2023 పేజీలు




### 9న కాళోజీ కళాక్షేత్రం

## కేటీఆర్‌తో ప్రారంభానికి సిద్ధం

**-రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఏయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్**

**-వరద ముంపు నివారణకు హైడ్రాబాద్ తరహా ఎస్ఎన్‌డిపి కు చర్యలు**

**-గత 9 సంవత్సరాల్లో నగరంలో రూ 4500 కోట్లతో వ్యయంతో అభివృద్ధి పనులు**



**వరంగల్, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ లు అశ్విని, మహేందర్ జి లతో కలిసి పలు పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం సమీక్షించారు. ఈనెల 9 వ తేదీన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ చేతుల మీదుగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ ఎంఐయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ లోని కూడా కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ లు అశ్విని, మహేందర్ జి లతో కలిసి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, పలు పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 9 వ తేదీన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించుటకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, కవులు, కళాకారులచే ఆరోజు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ మహానగరంలో భారీ వర్షాలు కురిసినపుడు తరచుగా వరదలు వస్తున్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ మహా నగర ప్రజలకు వరదల -మిగతా 2లో

### నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను

## పరిశీలించిన అరవింద్‌కుమార్

**స్వాగతం పలికిన ఎమ్మెల్యే, కలెక్టర్, బల్దియా కమిషనర్**







**వరంగల్, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ అండ్ డైరెక్టర్ అరవింద్ కుమార్ ఓరుగల్లు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్ పి ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి కుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్పెషల్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే ఆరూరి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మెన్ సుందర్ రాజు యాదవ్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 4 వేల -మిగతా 6లో

### వివిధ అభివృద్ధి పనులను

## ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్



**వరంగల్, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** సంగెం మండలంలో కాపుల కనపర్తి, గవిచర్ల, గుంటూరుపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పటిష్టమైన ఒక విజన్ తో మన ముఖ్య మంత్రివర్యులు కెసిఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి ఇంటికి మంచినీటి నల్లా, ప్రతీ గ్రామానికి రోడ్ ఇలా అనేక రకాల అభివృద్ధి జరిగిందన్నారు ఎన్ని సార్లు బోర్ లు వేసినా నీళ్లు పడని బీడు భూముల్లో కూడా నేడు నీటి ఊట వున్నది అంటే అది -మిగతా 6లో

### వర్కింగ్ జర్నలిస్టులకు

## ప్రభుత్వ ఇళ్ళ స్థలాలను తక్షణమే గుర్తించాలి



**వరంగల్, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన ఇళ్లస్థలాలను తక్షణమే గుర్తించాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, వర్ధన్నపేట ఎంఎల్ఏ ఆరూరి రమేష్ ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టులకు సొంతింటి స్థలం కోసం అనువైన స్థలాలలను సిక్స్ మెన్ కమిటీతో కలసి గుర్తించాలని కలెక్టర్ కు అధికారికంగా లేఖలు అందించారు. రెండు హౌజింగ్ సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటిస్థలం ఇస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవటం కోసం తాము సిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ సిక్స్ మెన్ కమిటీకి హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ పర్యటన లోగా అనువైన స్థలాలు గుర్తించేందుకు కృషి చేస్తానని అన్నారు. హన్మకొండ కలెక్టర్ కు అధికారిక లేఖలు అందించే కార్యక్రమంలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మసకపురి సుధాకర్ పాల్గొన్నారు.

## సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు టీచర్లు పాల్గొని వేడుక చేశారు. విద్యార్థిని విద్యార్థులు గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషధారణలో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి, హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, టీచర్లు బోనగాల రమేష్, వల్ల వేణు, కృష్ణమోహన్, రమేష్ ముదురు పద్మ, గొట్టే కవిత, రోజా, కుండే రోజా రాణి, రాస మల్ల రజిత తోపాటు మిగతా టీచర్ లు, స్కూల్ బస్ డ్రైవర్లు పాల్గొన్నారు



## సంగెం మండలంలో పర్యటించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్



**సంగెం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా సంగెం మండలం కాపులకనపర్తి గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో నూతనంగా రూ 8 కోట్ల 18 లక్షల 30 వేలతో సిసి రోడ్లు, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, గ్రామపంచాయతీ భవనం, రైతు వేదిక, బిటి రోడ్లు ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లోకి వలసపోతున్న ప్రతిపక్ష పార్టీ నేతలు

**-ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక**

**-గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది**



నర్సంపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఎంతో మంది ఆకర్షితులైన ఎంతోమంది గులాబీ గూటికి చేరడం జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు ఈ నమ్మకంతోనే నేడు ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలోని ఇంద్ర కాలనీ, మర్రిమిట్ట బజార్ కాలనీల నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్‌సి చైర్మన్, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 9న కాళోజీ కళాక్షేత్రం...

**మొదటి పేజీ తరువాయి....** నుండి శాశ్వత ఉపశమనం కలిగించే విధంగా గ్రేటర్ హైద్రాబాద్ లో చేసిన మాదిరిగా జిడబ్ల్యుఎంసీ లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఎన్‌డిపి) చేపట్టుటకు ఉన్నత అధికారులు సంబంధిత ఏజెన్సీతో గ్రేటర్లో వరంగల్ లో ఉన్న చెరువులు, విలీన గ్రామాలలో పరిగణలోకి తీసుకొని వర్షపాత డాటాకు ప్రకారం రూపొందించిన డ్రైనేజీ దీర్ఘకాలిక మాస్టర్ బేసిక్ ప్లాన్ ను మేయర్, ప్రజా ప్రతినిధులతో పరిశీలించామని, అవసరమైన నిధులు మంజూరు చేసి గ్రేటర్ వరంగల్ లో వరద నీరు సులువుగా వెళ్ళేవిధంగా 30 కిలోమీటర్ల మేర ఎస్ఎన్‌డిపి పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.

నగరంలో మంచినీటి సరఫరాపై అధికారులతో సమీక్షించామని, వర్షం కారణంగా డామేజ్ అయిన పైపులైన్ లను వెంటనే పునరుద్ధరించి, సమస్యలను అధిగమించి ప్రజలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద రెండవ నగరమైన వరంగల్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కొరకు అధిక నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. గత 9 సంవత్సరాల్లో పట్టణ ప్రగతి, సిఎం అష్యూరెన్స్ డెవలప్మెంట్, స్మార్ట్ సిటీ తదితర పథకాల కింద 4500 కోట్లతో రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వరంగల్ చరిత్రలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను జరగలేదన్నారు.

పట్టనంలో శాశ్వతంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, ఫ్లై ఓవర్లు, శాశ్వత వరద నివారణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో వరద నివారణ పనులు చేపడతామని, పనులు వేగవంతంగా జరిగేలా ఉన్నతాధికారులతో నిత్యం పర్యవేక్షిస్తామని అన్నారు.

నగరంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 19 జంక్షన్ల పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, త్వరలో వాటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. వరదల వల్ల రోడ్లు, డ్రైన్స్, నష్టం వాటిల్లిందని, తక్షణ పునరావసం నిమిత్తం రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు 250 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసారని, పునర్నిర్మాణం కొరకు ఆయా ప్రాంతాలను నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పునర్నిర్మాణ పనుల కొరకు అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు.

సమ్మయ్య నగర్ నాల ప్రక్కనున్న వరద బాధితులకు 9 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మించి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. పెద్దమ్మగడ్డ రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి కూడా ఈ గృహ సముదాయంలో ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. వరంగల్ నగరంలో కార్మికుల సౌకర్యార్థం కార్మిక భవన్ ఏర్పాటు చేయనున్నట్లు, 6 మోడల్ లేబర్ అడ్డాలకు షెల్టర్లను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొవాలని అధికారులను తెలిపారు. త్వరలో మధ్యతరగతి కుటుంబాల వారికి కుడా ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్ లో నిర్మించనున్నట్లు తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్య వినయ్ భాస్కర్, ఎంఏయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కూడా చైర్మన్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి కాళోజి కళాక్షేత్రం, హన్మకొండ పబ్లిక్ గార్డెన్, వెనుక సెంట్రల్ లైబ్రరీ జంక్షన్, సమ్మయ్య నగర్ నాలా, నయీమ్ నగర్ నాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించిన నేపథ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ సమీక్ష నిర్వహించి రూ.250 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో వరద ముప్పును ఎదుర్కోవడానికి సమగ్ర రిపోర్టును తయారు చేయడానికి ప్రత్యేక కన్సల్టెంట్ ను రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు పంపించడం, అట్టి రిపోర్టును స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షించడం జరిగిందని, నగర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కి సందర్భంగా మేయర్ ధన్యవాదాలు తెలియజేశారు.

వరంగల్ (తూర్పు) శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబందించి గతంలో వరదలు సంభవించినప్పుడు మంత్రివర్యులు కేటీఆర్ పర్యటించిన క్రమంలో పరిశీలించిన అంశాలు, వరదల కంటే ముందే భద్రకాళి, సంతోషి మాతా కాలనీ ఏరియా లో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం కోసం రూ 158 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, నాలా లకు సంబందించి ప్రపోజల్స్ తీసుకురావడం జరిగిందని, వరంగల్ లో రోడ్లను అభివృద్ధి. చేశామని, వీటితో పాటు అధునాతనంగా కొన్ని ఇండస్ట్రీస్ కుడా కేటాయించాలని, పనుల వేగవంతం గురించి నగరానికి విచ్చేసిన స్పెషల్ సెక్రెటరీ కు ధన్యవాదాలు తెలియజేశారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ మాట్లాడుతూ మహానగరాన్ని అభివృద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నాయకత్వంలో డిపిఆర్ తయారు చేసుకుని ప్రణాళిక బద్ధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అనుకోని రీతిలో వరదల వల్ల కొంత ఇబ్బందులు కలిగినప్పుడు గోపాల్ పూర్ చెరువు నుండి వచ్చే వరదను ఆ ప్రాంతంలోని సమ్మయ్య నగర్, ఆ ప్రాంతంలోని ఇతర కాలనీలోకి వెళ్లకుండా రూ 75 కోట్లు వెచ్చించి డక్ట్ ఏర్పాటు చేస్తే చిన్న నష్టం జరగడానికి అవకాశం ఉండదని, వద్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్, పరిమళ కాలనీ మీదుగా గోపాల్ పూర్ ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నాలాను వెడల్పు చేయడం, వచ్చిన వరదను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికను తయారు చేయడం జరిగిందని, వెంటనే పట్టణంలో జరగాల్సిన పనుల గురించి రూ .250 కోట్లు కేటాయించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశీలించి మంజూరు చేయడం సంతోషదాయకమని, అట్టి పనులు ప్రారంభించాలని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ కొన్ని ప్రతిపాదనలు పంపించి మంజూరు కూడా తీసుకోవడం జరిగిందని, అట్టి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు నిర్వహించి పనులను ప్రారంభించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఎప్పటికప్పుడు అధికారులను సమీక్షిస్తూ ప్రజా ప్రతినిధులను పరుగెత్తిస్తూ పనులను అతివేగంగా జరగడానికి కృషి చేస్తున్నారని, నగరంలో కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించుకోవడం ఇక్కడి కవులు కళాకారులకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ స్వరూపరాని, చెన్నం మధు, వేముల శ్రీనివాస్, మునిసిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, కుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ నిర్వహణకు జడ్పిటిసి విరాళం



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** మండలంలోని బండ్లగూడెం గ్రామంలో కనుకదుర్గ దేవాలయం పండుగ నిర్వహణకు గ్రామ పెద్దలు భారాస రాష్ట్ర యువ నాయకుడు. జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి విరాళం కోరగా వెంటనే రూ 25000/-లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో జిల్లా నాయకులు బోలంపల్లి నాగేందర్, కాటం కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు చిర్ర మధుసూదన్ రెడ్డి, పెంతల మహిపాల్ రెడ్డి, నర్సయ్య, మదికొంద రామచంద్ర రెడ్డి, కుంటి నర్సయ్య, వార్డు సభ్యులు ఆంజనేయులు, నర్సిహిములు, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు..

## సభను విజయవంతం చేయండి

### -సేవాలాల్ సేన మండలాధ్యక్షుడు ధరావత్ రమేష్

**నర్మెట్ట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** సేవాలాల్ సేన 9 వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రమేష్ పిలుపునిచ్చారు మండలంలోని బొమ్మకూరులో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ నెల 9న జనగామ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన సభకు మేధావులు విచ్చేస్తున్నందున అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుమన్, అధికార ప్రతినిధి బానోతు రమేష్, నాయకులు శ్రీను, భీమ్ సింగ్, సురేష్, కృష్ణయ్య, రాజు, నవీన్, గణేశ్, సురేష్, రమేష్, దేవేందర్, శేఖర్, పవన్, సిద్ధులు, వెంకట్, కనకయ్య, కిషోర్, మంజ తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

### -డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్ ప్రశాంత్



**నర్మెట్ట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** ముందస్తుగా గుర్తిస్తే క్షయ వ్యాధి చికిత్స సులభమని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్ ప్రశాంత్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయవ్యాధి నిర్మూలన క్యాంపును బుధవారం ఏర్పాటు చేసిన సందర్భంగా 135 మందికి పరీక్షలు నిర్వహించగా 40 మందికి ఎక్స్‌రే 43 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ రెండు వారాలు దగ్గు జ్వరం రాత్రిపూట చమటలు పట్టడం బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే డాక్టరును సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లగిశెట్టి అశోక్ కుమార్, పిఓసిహెచ్ఐ డాక్టర్ కె భాస్కర్, మండల వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్, పల్లె దవాఖాన వైద్యులు సిబ్బంది ఆర్ఎం భాగ్య, పద్మావతి, శ్రీనివాస్, ఎల్‌టి మల్లయ్య, చంద్రారెడ్డి, అంజిబాబు, వేణు, విశ్వనాథ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు



# ఎవరెన్ని కుట్రలు చేసినా పుట్ట మధు గెలుపును ఆపలేరు

**-పుట్ట మధుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..**
**-నారాయణ రెడ్డి పై మల్హర్ బీఆర్ఎస్ శ్రేణులు ఫైర్..**
**-నారాయణరెడ్డిని బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్..**




**మల్హర్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గెలుపును ఆపలేరని మల్హర్ మండల బీఆర్ఎస్ నాయకులన్నారు. బుధవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి, రైతు బంధు సమన్వయ సమితి మండలాధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు కోట రవి గౌడ్ మాట్లాడుతూ.. కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమాన్ని నిర్వహించి మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పుట్ట మధుకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పుట్ట మధూకర్ పై మాట్లాడే స్థాయి నారాయణరెడ్డి కి లేదని, తాను చేసిన వ్యాఖ్యల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ టికెట్ ఎవరికి వచ్చినా తన మద్దతు ఉంటుందని.. సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను సైతం ఘనంగా నిర్వహించిన చల్ల నారాయణరెడ్డి, ఇప్పుడు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం ఒక కుట్ర అని అన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే స్థాయి నారాయణరెడ్డికి లేదని మండిపడ్డారు. మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ను సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారని, అంటే, చల్ల నారాయణరెడ్డి బీఆర్ఎస్ పార్టీలోనే ఉండుకుంటూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బహిరంగంగా ప్రెస్ మీట్ లు, సమావేశాలు నిర్వహించి మాట్లాడటం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని అన్నారు. వెంటనే చల్ల నారాయణరెడ్డి ని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. చల్ల నారాయణరెడ్డి తో బీఆర్ఎస్ పార్టీకి ఒరిగింది ఏమీ లేదని, ఇతని వ్యవహార శైలితో బీఆర్ఎస్ పార్టీకి నష్టమే.. కానీ లాభం లేదని మండిపడ్డారు. చల్ల నారాయణరెడ్డి గన్మెన్లను తొలగించాల్సిన అవసరం పుట్ట మధూకర్ కి లేదని, బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించేలా చల్ల నారాయణరెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ఎవరిన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాస రావు, మండల నాయకులు కోట రవి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సూర్య ప్రకాష్ రావు, మహిళా మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మండల నాయకులు వాల యాదగిరి రావు, భాద్రపు సమ్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సమ్మయ్య నాయక్, సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు సాంబయ్య గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బూడిద సదానందం, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుంటి రమేష్, మండల సోషల్ మీడియా ఇంఛార్జి ఆక్కినవెని సుమన్, వివిధ గ్రామాల అధ్యక్షులు నారా రమేష్, వేల్పుల శేఖర్, పంతకాని వెంకట్ రాజు, మధుసూదన్ రావు, వేల్పుల లచ్చయ్య, నాయకులు కుంభం సురేష్ రెడ్డి, కుంభం బాపురెడ్డి, డా.సమ్మిరెడ్డి, నార రాజేష్, దమెర ముత్తయ్య, వినయ్, బాపు, జక్కుల లక్ష్మయ్య, రజినీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయాలనుకునే వారు వినియోగదారుల సంఘాల్లో చేరాలి

### డాక్టర్ పల్లెపాడు దామోదర్




**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** సమాజ సేవ చేయాలనుకొనే వారు వినియోగదారుల సంఘాల్లో చేరాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం హాలు లో జరిగిన విసిఏ, పీసిఏ వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. సిసిఐ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య, సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, గౌరవ అతిథులుగా పాల్గొన్న సదస్సులో దామోదర్ మాట్లాడుతూ, వినియోగ దారుల సంఘాలు వినియోగదారుల రక్షణ చట్టం 2019 పరిధిలో హక్కులపై చైతన్యం, హక్కుల పరిరక్షణ కు కృషి చేస్తున్నాయని, ఆ విధంగానే ప్రజా శ్రేయస్సును కోరే వ్యక్తులు, సంస్థలు వినియోగదారుల సంఘాల్లో చేరినప్పుడు ఎటువంటి ఆర్థిక మోసాలకు ఆస్కారం ఉండదని దామోదర్ తెలిపారు. సిసిఐ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య మాట్లాడుతూ మహిళలు వినియోగదా రులుగా కుటుంబంలో సమాజంలో ముఖ్య పాత్ర వహిస్తున్నందున వారితో వినియోగదారుల సంఘాల ఏర్పాటు తప్పనిసరి అని అన్నారు. మహిళలకు వినియోగదారుల హక్కుల పట్ల శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు, సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో (33) జిల్లాలలో ఆహార కల్తీ పట్ల సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల సర్వే అనంతరం ఆహార కల్తీ పరిశోధన, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. సిఏటిసిఓ నూతన అధ్యక్షుడు శంకర్ లాల్ చౌరాసియా వినియోగదారుల హక్కుల పట్ల వివరించారు. హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చెర్మన్, ఏఐసిడబ్ల్యూసీ ఉపాధ్యక్షుడు అయిన ఎం భీం రెడ్డి వినియోగదారుల చైతన్యం సమాజంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నదని, కాబట్టి గ్రామ గ్రామాన వినియోగదారుల సంఘాల ఏర్పాటు తప్పనిసరి అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల కో- కన్వీనర్ డా హరిప్రియ ప్రత్యేకంగా వినియోగదారుల మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విసిఏ, పీసిఏ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.

# కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు




**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు డిడబ్ల్యూఓ (డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్) కె మధురిమ, బన్ను జనరల్ సెక్రటరీ ఈవి శ్రీనివాస్ రావు, బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పిల్లలతో ఈ వేడుకను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రశంసించారు. మానసిక వికలాంగ పిల్లలకు కూడా మన సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన రావాలని చేసే వీరి ప్రయత్నం అభినందనీయమని అన్నారు. దివ్యంగా పిల్లలు దేవుళ్లతో సమానం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో బన్ను స్కూల్ స్టాఫ్ మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.

## సంగెం మండలంలో పర్యటించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్



**సంగెం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ 3 కోట్ల 10 లక్షలతో సిసి రోడ్లు, మహిళా భవనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం ప్రారంభం, పంట నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 243వ రోజు అన్నదానం



**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన బుర్ర మహస్విన్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు బుర్ర యామిని శ్రీనివాస్ (సాఫ్టువేర్ ఉద్యోగి), సోదరుడు బుర్ర జశ్విక్ సహకారంతో హనుమకొండలోని ములుగు రోడ్ లో గల స్వయంకృషి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు 243 వ రోజు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం తండ్రి బుర్ర శ్రీనివాస్ తమ కుమారుని జన్మదినం సందర్భంగా వరంగల్లోని మదర్ వాలంటరీ బ్లడ్ బ్యాంకులో రెండవసారి వాలంటరీగా రక్తదానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, బుర్ర శ్రీనివాస్, బుర్ర యామిని, బుర్ర జశ్విక్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి పని ప్రజా సంక్షేమం కోసమే

**-జనగామ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరే వరకు మడమ తిప్పవద్దు**

**-కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**-కాంగ్రెస్ వేసే ప్రతి అడుగు ప్రజల కోసమే**



**జనగామ, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి పని ప్రజా సంక్షేమం కోసమేనని, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ పెట్టెం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని దాంట్లో సోషల్ మీడియా డిపార్ట్మెంట్ కీలకపాత్ర వహించి ప్రతి సమాచారాన్ని ప్రజలకు చేరవేసే విధంగా పాటుపడాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యల మీద పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యువతకు మహిళలకు ఎస్సీ ఎస్టీ ల డిక్లరేషన్ పథకాలు గడప గడపకు చేరవేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసే విధంగా మనమందరం సైనికులవలె ఒకతాటి పైన ఉంటూ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లు నాంపెల్లి అశోక్ గని గౌడ్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర కర్ణాకర్, జనగామ పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ బోలికొండ నర్సింహులు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నర్మెట్ట మండల సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర రాజు గౌడ్, తరిగొప్పుల మండల సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం, రాష్ట్రంలో రానున్నది బిజెపి పాలన

**-బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి**



**నర్మెట్ట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** కేంద్ర రాష్ట్రాల్లో రానున్నది బిజెపి పరిపాలనయని మోడీ, షా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి వివరించాలని తెలిపారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాషాయ జెండాను కేంద్ర రాష్ట్రాల్లో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సానబోయిన మైపాల్, మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంజిత్, జిల్లా నాయకులు హరీష్, అశోక్, మండల మాజీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి, చెల్లం శంకరయ్య, రాజు, బ్రహ్మాచారి, స్పోర్ట్స్ కన్వీనర్ సంపత్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోపాలచారి, అవినాష్, అరవింద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికీ నీరు అన్ని చెప్పి వీధి వీధికి

# లిక్కర్ షాపులు తెరిచిన ఘనత బిఆర్ఎస్ సర్కార్‌ది

**-లీకేజీ-ప్యాకేజీ లకు పరిమితమైన పాలకులు...**

**-కాజీపేట ప్రజల సమస్యల పరిష్కారం పై సోయిలేని సర్కార్**

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**



**కాజీపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** కాజీపేట ప్రాంతంలో గత 15 రోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడం పట్ల బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి కాజీపేట వాటర్ ట్యాంకులో జరిపారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికీ మంచినీరు ఇస్తా అని చెప్పి వీధి వీధికి బెల్ట్ షాపులను తెరిచిన ఘనత కేవలం కెసిఆర్ సర్కార్ మాత్రమే చెల్లుతుందని, గత 15 రోజుల నుండి కాజీపేటలోని పలు ప్రాంతాలలో మంచినీటి సరఫరా లేకపోవడంపై నిరసనగా బుధవారం స్థానిక ప్రజలతో కలిసి బిజెపి అధ్వర్యంలో కాజీపేట - సోమిడి రోడ్లోని వాటర్ ట్యాంక్ వద్ద ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఇక్కడి పాలకులు లీకేజీ - ప్యాకేజీ లకు పరిమితమైయ్యారని, ఇప్పటికీ ప్రతి నెల ప్రజలు మంచినీళ్లు రావడం లేదని ప్రతి రెండు నెలలకు ఒకసారి ఎదోరకంగా ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న ఇక్కడి పాలకులు సోయి లేకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. మునిసిపల్ శాఖ మంత్రి కెటిఆర్ వస్తున్నారనగానే రోడ్లను శుభ్రం చేస్తు, డివైడర్ లకు రంగులు వేస్తున్నారనీ, మునిసిపల్ అధికారులకు మంచినీటి సరఫరా కోసం మరమత్తులు చేయడం లేదని, కాజీపేట ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే 9 వ తేదీన ప్రజలే ఖాళీ బిందెలతో కేటిఆర్ కి స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్ గౌడ్, గుంటీ కుమారస్వామి, కందగట్ల సత్యనారయణ, ఎండి చాంద్ పాషా, కాయత రాజ్ కుమార్, ఆకుల శ్రీకాంత్, గందేసిరి శ్రీకాంత్, మేకల శ్రావణ్ యాదవ్, విజయ్, గొర్రె రాజు, రవితేజ, కమల్, శ్రీను, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగులకు త్రిచక్ర వాహనాలను పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** రాష్ట్ర యువజన నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరూరి విశాల్ పుట్టినరోజును పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వికలాంగులకు 6 త్రిచక్ర వాహనాలను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు చేయూత అందించేందుకు త్రిచక్ర వాహనాలు పంపిణి చేసినట్లు తెలిపారు. అనంతరం అరూరి విశాల్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో తన పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు త్రిచక్ర వాహనాలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి



**కాజీపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామ వరద బాధితులకు బాలవికాస, ఆమెజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర రావు, డివిజన్ నాయకులు రాంచంద్ర రెడి ,గ్రామ శాఖ అద్యక్షుడు శాంతి కుమార్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు నాగమణి, మైనారిటీ నాయకులు షేక్ బాబా, జనరల్ సెక్రటరీ రాజేశ్, యూత్ నాయకులు ప్రేమ్ రాజు, సందీప్, శశి హరీష్, మహిళ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



**వరంగల్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** ఆకస్మికంగా మరణించిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ బుధవారం అందజేసారు. వివరాల్లోకి వెళితే ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ జి సారయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ గత జూన్ 17వ తేదీన మరణించడంతో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూర్ చేసిన 7 లక్షల 97 వేల 480 రూపాయల మంజూరు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం ఇంచార్జ్ అదనపు డిసిపి రాగ్యానాయక్, సూపరింటెండెంట్ యుగేందర్ పాల్గొన్నారు.

## సచ్చేదాకా దయన్న సార్‌తోనే...!



**సంగెం, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** సచ్చేదాకా సార్ తోనే ఉంటాం... సావైనా రేవైనా దయన్నతోనే... అంటూ వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం జేస్ రాం తండా వాసులు ప్రమాణం చేశారు. జేస్ రాం తండా సహా ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని రావుల తండా, విద్యానగర్ తండాలకు చెందిన 70 మంది ఆయా తండాల పెద్ద మనుషులు, ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని సంగెం మండలం కాపుల కనపర్తిలో కలిశారు. ఈ సందర్భంగా వారు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావుల నాయకత్వంలో మంత్రిని కలిసి తమ మద్దతు తెలిపారు. తాము మొదటి నుంచీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతోనే ఉన్నామని, భవిష్యత్తులోనూ ఆయనతోనే ఉంటామని, సచ్చేదాకా సార్ తోనే... సావైనా రేవైనా దయన్నతోనే.. అంటూ ప్రమాణం చేశారు. వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన మంత్రి, వారి రుణం తీర్చుకునే విధంగా వారికి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

## గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా 27 మంది అనాథ పిల్లలకు చేయూత



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ని ఆదర్శంగా తీసుకొని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర యువజన నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరూరి విశాల్ తెలిపారు. తన 27 వ పుట్టినరోజు సందర్భంగా 27 మంది 9,10, ఇంటర్ చదివే అనాథ విద్యార్థులకు పాఠశాల, కళశాల ఫీజులు చెల్లించడంతో పాటు వారి చదుకు అయ్యే పూర్తి ఖర్చును తాను స్వంతంగా చెల్లించనున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చెప్పడతానని తెలిపారు.

## మడెలయ్య బోనాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** వరంగల్ దేశాయిపేటలో మడెలయ్య బోనాల సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు కావటి కవితరాజు యాదవ్, సురేష్ జోషి డివిజన్ ముఖ్య నాయకులు ఉన్నారు



## అప్పిరెడ్డిపల్లెలో వైభవంగా పోచమ్మ బోనాలు

### -మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఘనంగా స్వాగతాలు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లె గ్రామంలో వైభవంగా పోచమ్మ బోనాల పండుగ జరిగింది. ఈ పండగ సందడిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. మంత్రి రాకతో అక్కడి ప్రజలు, యువతో ఉత్సాహం ఉప్పొంగింది. మేళతాళాలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెల్ఫీలు దిగడానికి యువత ఎగబడ్డారు. మంత్రి కోసం నినాదాలు చేశారు. మంత్రి బోనమెత్తారు. గుడిని సందర్శించారు. బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోచమ్మ తల్ల అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు.



### వివిధ అభివృద్ధి పనులను

# ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి....** కేవలం కాళేశ్వరం వల్ల ప్రాజెక్ట్ వల్లనే జరిగిందన్నారు. తెలంగాణ వచ్చాక 24 గంటల కరెంట్ ఇస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ప్రతీ గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. మహిళల గ్రూప్ సభ్యులకు 22000 కోట్ల లోన్ లు ఇచ్చామన్నారు, ఆర్థికంగా భార్య లు భర్త ల మీద ఆధారపడే రోజులు పోయి నేడు మహిళలు ప్రభుత్వం ఇచ్చే లోన్ లతో స్వంతంగా బిజినెస్ చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు, అభయహస్తం డబ్బులు వారం రోజుల్లో ఇస్తామన్నారు. ఒకప్పుడు గ్రామాలకు వెళ్తే సరైన రోడ్ లు కూడా లేవన్నారు

నేడు ప్రతీ గ్రామానికి రోడ్ ఉందన్నారు. ఎన్నిసార్లు బావులు తవ్వినా చుక్క నీరు పడకపోయేదన్నారు తెలంగాణ ఏర్పడ్డాక మన ముఖ్యమంత్రి చేపట్టిన సాగు నీటి ప్రాజెక్టుల వల్లనే ప్రతి వాగులు, వంకలు, చెరువులు నిండు కుండల లాగా కనపడుతున్నాయన్నారు మన ముఖ్య మంత్రివర్యులు కెసిఆర్ ఒక విజన్ తో ముందుకు పోతున్నారు. అందువల్లనే మన రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరిగిందన్నారు. రైతు బంధు ద్వారా ఎదురు పెట్టుబడి ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సాహిస్తున్నామన్నారు. వేరే రాష్ట్రాలలో ఇంకా నీటి కోసం బిందెలు పట్టుకొని సూదుర ప్రాంతాలకి వెళు_న్నారని వివిధ రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన మహిళా గ్రూప్ సభ్యులు చెప్తున్నారన్నారు. దళిత బంధు, రైతు బంధు, రైతు భీమా ఇలా మన పథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. కాపుల కనపర్తి గ్రామ పంచాయతీ భవనం హుందాతనంగా మంచిగా నిర్మించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కరెంట్ సరిగా లేకపోవడం వల్ల మోటార్లు కాలిపోయేవి కానీ ఇప్పుడు మోటార్లు బాగు చేసే షాప్ లు కూడా కనపడట్లేదన్నారు. నాణ్యమైన కరెంట్ ఇవ్వడం వల్ల ఏ రైతు తెలంగాణలో ఇబ్బంది పడటం లేదన్నారు తెలంగాణ రాక ముందు 6000 కోట్లు లోన్ వచ్చేవి కానీ నేడు మహిళా సంఘాలకు 20,000 కోట్ల లోన్ లు ఇస్తున్నామన్నారు. కెసిఆర్ కిట్, కల్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా మొదలగు సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు... ఏర్పడ్డాక తరువాత పరిస్థితి లను అర్థం చేసుకోవాలన్నారు తెలంగాణ రాక ముందు వ్యవసాయం చేయాలి అంటే రైతులు అలోచించలిసిన పరిస్థితి ఉండేదన్నారు కానీ ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రతీ రైతు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూన్నరన్నారు పల్లెలు బాగు పడితేనే రాష్ట్రం అభివృద్ధి అవ్వుద్దని, మన ముఖ్య మంత్రి కేసీఆర్ భావించి గంగాదేవిపల్లె కి వచ్చి గ్రామజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామాల అభివృద్ధి కి శ్రీకారం చుట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పల్లెల్లో ఎప్పుడు కరెంట్ ఉండకపోయేది కాని నేడు 24 గంటల కరెంట్ ఉండడం వల్ల ప్రతి పల్లె వెలుగు లతో కళకళాడుతుందన్నారు. దేశంలోనే సాహెూసపేతమైన నిర్ణయా లు తీసుకోని వివిధ సంక్షేమ పథకాలని మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టడంతో అన్నీ రాష్ట్రాల వారు తెలంగాణ వైపు చూస్తున్నారన్నారు. అన్నీ చెరువులు నిండు కుండల్లా మారడంతో అటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడంతో పాటు మరో పక్క మత్స్య సంపద కూడా పెరిగిందన్నారు. గొల్ల కురుమ, రజక ఇలా ప్రతీ ఒక్క కులాల వారి సంక్షేమం కోసం మన ముఖ్యమంత్రి అలోచించి ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించారన్నారు. మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఇతర రాష్ట్రల వారు చూసి మన ముఖ్య మంత్రి ని మెచ్చుకుంటున్నారు, వారి రాష్ట్రాలలో కూడా ఇలా జరిగితే బాగుంటది అనుకుంటున్నారని తెలిపారు గ్రామాలు అభివృద్ధి చెందడంతో మనకి ఎన్నో అవార్డు లు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు కేవలం 2 సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను పూర్తి చేయడం వల్ల నేడు గోదావరి నీళ్లతో అన్నీ చెరువులు నిండుగా కనపడుతున్నాయన్నారు, వ్యవసాయం పండుగ లాగా మారిందన్నారు. ప్రభుత్వం ఎకరాకు 10000 రూపాయల పెట్టుబడి ఇచ్చి రైతులను ఆదుకున్నారన్నారు భారదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షం వల్ల పంట నష్టం జరిగినందుకు ఎకరాకు 10000 ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయమన్నారు. 57 సంవత్సరాలు నిండి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరి కి పెన్షన్ ఇస్తున్నామన్నారు. గ్రామాల్లో చాలా మంచి వాతావరణం కనపడుతుందన్నారు ప్రతీ గ్రామానికి రోడ్ లు వేసి అన్నీ రకాల అభివృద్ధి జరగడంతో భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి దీనితో రైతులకు ధైర్యం వచ్చి ఆర్థిక కష్టాలు పోతున్నాయన్నారు గతంలో ఏనాడూ ఇంత అభివృద్ధిని చూడలేదన్నారు.

**ఆనాడు కరెంట్ ఉంటే చరిత్ర కానీ నేడు కరెంట్ పోతేనే చరిత్ర ......**

24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు, నాణ్యమైన కరెంట్ వల్ల నేడు ఎక్కడా మోటార్లు కాళిపోయాయి అన్న వార్తలు వినిపించడం లేదన్నారు, దేశం లోని ఏ ముఖ్యమంత్రి కి ఇలా అభివృద్ధి చేయాలి అని ఆలోచన లు రాలేదన్నారు. జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ గుంటూరుపల్లి లో 3 కోట్లతో, కాపుల కనపర్తి లో 8 కోట్ల రూపాయలతో, 14 కోట్ల రూపాయలతో గవిచర్ల గ్రామాలల్లో వివిధ సిసి రోడ్, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, రైతువేదిక, గ్రామ పంచాయతీ భవనం, మహిళా కమ్యూనిటీ భవనం తదితర అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో పచ్చదనం తోపాటు అన్నీ రకాల అభివృద్ధి పనులు కనపడుతున్నాయన్నారు. మహిళ గ్రూప్ సభ్యులు వారి వారి టాలెంట్ కు తగ్గట్టుగా మంచి యూనిట్ లను ఏర్పాటు చేసుకొని బిజినెస్ లో నిలదొక్కుకొని ఆర్థికంగా ముందంజలో ఉండాలన్నారు. ఇందుకు ప్రభుత్వం తరపున తప్పకుండ ప్రోత్సాహం అందిస్తామన్నారు. మహిళా కమ్యూనిటీ భవనాల నిర్మాణం వల్ల మహిళా గ్రూప్ సభ్యులు వారి కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు మంచి వెసులుబాటు కలిగిందన్నారు. ఎప్పటికప్పుడు మెంటెనెన్సు సరిగ్గా ఉండాలన్నారు. కాపుల కనపర్తి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చాలా బాగుందన్నారు. సంగెం మండల సంబందించి గవిచర్ల, కాపులకనపర్తి, మొంద్రాయి, సంగెం, తీగరాజుపల్లి క్లస్టర్ లకు చెందిన రెవెన్యూ గ్రామాలలోని 7482 మంది రైతులకు 7,18,77,750 రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పీడి డిఆర్డిఓ, జేడి అగ్రికల్చర్, డిపిఓ వివిధ శాఖలకు చెందిన అధికారులు మండలం కు సంబందించిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

### నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను

## పరిశీలించిన అరవింద్‌కుమార్



**మొదటి పేజీ తరువాయి....** కోట్లతో అభివృద్ధి జరుగుతున్నదని భారీ వర్షాలు రాకముందే ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్ భద్రకాళి పక్కనున్న సంతోషిమాత టెంపుల్ పరిసర ప్రాంతాలలో వరద ముంపుకు గురి కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం కొరకు 158 కోట్లు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, స్పెషల్ సెక్రటరీ అరవింద్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పులో నూతన బస్ స్టేషన్, రోడ్లు కల్చరల్ ఆడిటోరియం బ్రహ్మాండంగా ఏర్పటు చేసుకోబోతున్నాయని రాబోవు రోజుల్లో వరంగల్ తూర్పులో కంపెనీల ఏర్పాటుకు కృషి చేయాలని వారిని కోరారు. కార్పొరేటర్ చింతాకుల అనిల్, జెడ్ఆర్సిసి మెంబెర్ సునీల్, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు

## ఘనంగా ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలు

### -గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన్న అరూరి విశాల్



**వరంగల్, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అరూరి విశాల్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు తన 27 వ జన్మదినం సందర్భంగా బుధవారం ప్రశాంత్ నగర్ లోని వారి నివాసంలో స్కూల్ విద్యార్థులతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అరూరి విశాల్ మొక్కలు నాటారు.

# వామ్మో.. ఈ రోడ్డు.. మహా డేంజర్..!

**-ఈ రోడ్డు పరిస్థితి ఇక అంతేనా... అంబులెన్స్ రావడానికే గంటన్నర పడుతుందా**

**-ఆర్ అండ్ బి అధికారులకు కనిపించడం లేదా**

**-ప్రాణాలు పోయినా పట్టించుకోరా**





**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం నుండి పాపయ్యపేట వెళ్లే రహదారి మహా డేంజర్‌గా తయారైంది. వాహనాల రాకపోకలు విపరీతంగా పెరగడంతో ప్రధాన రహదాని అధ్వానంగా ఉంది తిమ్మరాయిన్ పహడ్ వద్ద ఉన్న ప్రధాన రహదారి గుంతల మయంగా తయారు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యం కూడా బంద్ అయ్యేలా ఉంది స్కూల్ బస్సులు కూడా పోలేని పరిస్థితి. వాహనదారులు, ఆటోలలో, వాహనాలపై రద్దీగా ప్రయాణం సాగిస్తూ ఉంటారు. ఈ మద్య పద్ద వర్షాలకు ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో టూ వీలర్ వాహనం వెళ్లలేని పరిస్థితిలో మారిపోయింది. దీనికి తోడు ఈ మధ్య సిమెంటు ట్యాంకర్లు మట్టి మొరం లారీలు టిప్పర్ వాహనాలు ఎక్కువ మొత్తంలో తిరగడంతో రహదారి పూర్తిగా పాడైంది. ఏర్పడిన గుంతల వద్ద ఎదురుగా గుంతలు ఉండడంతో అదుపుతప్పి వాహనదారులు కాలువలో పడే అవకాశం వుంది. దీంతో ఎదురుగా వస్తున్నా వాహనం పక్కకు ఆగడం తప్ప మరో మార్గం లేకుండా పోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పగలే ఇటువంటి పరిస్థితి ఉంటే రాత్రి వేళలో ఎప్పుడూ ఎటువంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి దాపరించింది. దీంతో వాహనదారులు బేజార్ అవుతున్నారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతే గాని అధికారులు పట్టించుకోరా అని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.